# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం 11 డిసెంబర్ 2024

Digital Edition



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో
అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని
నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.
అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.
సంప్రదించండి 9948686969




## మోహన్ బాబు ఇంటికి పోలీస్ బందోబస్తు..

ప్రజా గొంతుక డెస్క్ తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం మంచు ఫ్యామిలీ గొడవ గురించి పెద్ద చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ రోజు మనోజ్ ను తన ఇంటి నుండి బయటకు పంపేశారు మోహన్ బాబు.దాంతో మొదట ఇంటెలిజెన్స్ ఆఫీస్ కు వచ్చిన మనోజ్ దంపతులు.. డీజీపీ ఆఫీసుకు చేరుకున్నారు. ఈ క్రమంలో మంచు మోహన్ బాబు ఇంటికి పోలీస్ బందోబస్తు వచ్చింది. మంచు మనోజ్ సామగ్రి ని వెహికల్ లో తరలించేందుకు వాహనాలు సిద్ధం చేస్తున్నారు.మనోజ్ ఉంటుంది.. మోహన్ బాబు ఇల్లు కావడంతో మనోజ్ రావడానికి వీలు లేదంటున్నారు మోహన్ బాబు. దాంతో మూడు వాహనాల్లో సామగ్రిని తరలించేందుకు సిద్ధం చేస్తున్నారు. అయితే ఈ క్రమంలో ఎలాంటి గొడవలకు తావులేకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసారు. పోలీసుల సహాయంతో మనోజ్ సామగ్రిని తలించనున్నారు సిబ్బది. అయితే ఇప్పటికే తనకు భద్రత కల్పించాలని ఇంటెలిజెన్స్ డీజీని కలిసి కోరారు మంచు మనోజ్.

## సంక్రాంతి నుంచి ఏపీలో మహిళలకు ఫ్రీ బస్ పథకం



ప్రజా గొంతుక డెస్క్ మహిళలంతా ఎంతో కాలం నుంచి వేచి చూస్తున్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలు గురించి ప్రభుత్వ విప్, గన్నవరం టీడీపీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కీలక ప్రకటన చేశారువచ్చే ఏడాది సంక్రాంతి నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం మొదలని ఆయన ప్రకటన చేశారు.సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఈ హామీ అమలులో భాగంగా బస్సుల కొరత లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని యార్లగడ్డ చెప్పారు. అంతేకాదు, ఆటో డ్రైవర్ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పటిష్టమైన విధివిధానాలు రూపొందించే పనిలో కూటమి ప్రభుత్వం ఉందని వెల్లడించారు. యార్లగడ్డ ప్రకటనతో ఏపీలోని మహిళలంతా ముందుగానే సంక్రాంతి పండుగ చేసుకుంటున్నారు.ఏపీలో ఎన్డీఏ కూటమికి ప్రజలు అఖండ విజయాన్ని కట్టబెట్టిన సంగతి తెలిసిందే. ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు జనంలోకి బాగా దూసుకువెళ్లాయి. ఈ క్రమంలోనే అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా సూపర్ 6లోని పథకాలను అమలు చేస్తూ వస్తోంది. కానీ, ఏపీలో కూటమి గెలుపులో కీలక పాత్ర పోషించిన మహిళలు ఆశగా ఎదురుచూస్తున్న ఉచిత బస్సు ప్రయాణం హామీ మాత్రం ఇంకా అమలుకాకపోవడంపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి.




## ఆశా వర్కర్‌లకు కేటీఆర్ భరోసా

ప్రజా గొంతుక డెస్క్ ఆశా వర్కర్లపట్ల తెలంగాణ పోలీసులు వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళవారం ఉస్మానియా ఆస్పత్రికి వెళ్లిన ఆయన..సోమవారం పోలీసుల దాడిలో గాయపడిన ఆశావర్కర్లను పరామర్శించారు. అనంతరం ఆస్పత్రి బయట మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేసిన ఆశావర్కర్లపై పోలీసులు దౌర్జన్యం చేశారని అన్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఆశావర్కర్లపట్ల సోమవారం ఒక దుశ్శాసన పర్వమే కొనసాగిందని మండిపడ్డారు.కనీసం మహిళలు అని కూడా చూడకుండా పోలీసులు ఈడ్చుకొని వెళ్తారా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలల్లో ఆశా వర్కర్ల వేతనాలను రూ.18 వేలకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, ఇప్పుడు ఏడాది పూర్తయినా ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో వారు కోఠిలోని కార్యాలయానికి వచ్చి నిరసన తెలిపితే దౌర్జన్యం చేశారని విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కారు చేసిన దుశ్శాసన పర్వాన్ని తెలంగాణ ఆడబిడ్డలు మరిచిపోరని అన్నారు.'మీరందరూ ధైర్యంగా ఉండండి.. మీ అందరికీ అండగా నేనున్నా..' అని ఈ సందర్భంగా కేటీఆర్ భరోసా ఇచ్చారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రాష్ట్ర ప్రజలకు ఆశా వర్కర్‌లు సేవలందించారని, వారిపై రేవంత్ రెడ్డి సర్కార్ దమన కాండను చూసిన ప్రతి ఒక్కరి గుండె కదిలిపోయిందని అన్నారు. ఆశా వర్కర్‌ల తరఫున అసెంబ్లీ తాము పోరాడుతామని చెప్పారు.



## కేంద్రమంత్రి వ్యాఖ్యలపై మండిపడ్డ షర్మిల

ప్రజా గొంతుక డెస్క్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి చేసిన వ్యాఖ్యలు మరోసారి రాష్ట్ర ప్రజలను అవమానించినట్లే ఉన్నాయంటూ ఎక్స్‌లో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు.వాటిని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు.'అసలు ప్లాంట్ ప్రతిపాదనే తమ దగ్గర లేదని అపహస్యం చేసినట్లు మాట్లాడటం నిజంగా సిగ్గుచేటు. ప్రతిపాదన వస్తే ఆలోచన చేస్తామని చెప్పడం ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలతో బీజేపీ బీజేపీ చెలగాటం ఆడుతోంది అనడానికి నిదర్శనం. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ఎంపీలు మౌనంగా ఉండటం వారి చేతకాని తనానికి అద్దం పడుతుంది.కడప ఉక్కు సీమ ప్రజల హక్కు. రాష్ట్ర విభజన సమయంలో కేంద్రమే ఆధ్వర్యంలో నిర్మించి ఇచ్చేలా కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చింది. విభజన చట్టంలోనూ పెట్టింది. అనంతరం అధికారంలోకొచ్చిన బీజేపీ సర్కార్ విభజన హామీలను కాల రాసింది.సీమ ప్రజల మనోభావాలను దెబ్బతీసింది. కడప ప్రజలకు తీరని ద్రోహం చేసింది. తిరుపతి వేదికగా కడప స్టీల్ పై హామీ ఇచ్చిన మోదీ .. తర్వాత సాధ్యం కాదని, సొంత గనులు లేకుండా కష్టమని, లాభదాయకంగా లేదని సన్నాయి నొక్కులు నొక్కారు.

## వినూత్నమైన బ్యాగుతో పార్లమెంటుకు విపక్షాలు

ప్రజా గొంతుక డెస్క్ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ పై వచ్చిన ఆరోపణల మీద జేపీసీ విచారణ జరపాలని విపక్షాలు డిమాండు చేస్తున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో ప్రతిపక్ష నేతలు పార్లమెంటు ఆవరణలో దీనిపై వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్నారు.సోమవారం పార్లమెంటు ఆవరణలో అదానీ, ప్రధాని నరేంద్ర మోదీ మాస్కులతో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఇంటర్వ్యూ నిర్వహించిన విషయం తెలిసిందే. తాజాగా ప్రధాని, అదానీల చిత్రాలతో ఉన్న వినూత్నమైన బ్యాగులు ధరించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ తో సహా ప్రతిపక్ష నేతలు మంగళవారం పార్లమెంటుకు వినూత్నమైన బ్యాగ్‌ను ధరించి వచ్చారు. బ్యాగ్‌కి ఒకవైపు ప్రధాని నరేంద్ర మోదీ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ ల చిత్రం, మరోవైపు 'మోదీ, అదానీ భాయ్ భాయ్' అనే నినాదం ముద్రించి ఉంది. ఈక్రమంలో ప్రియాంక వద్ద ఉన్న బ్యాగును రాహుల్ గాంధీ పరిశీలించారు. 'చూడండి ఎంత క్యూట్‌గా ఉందో' అని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆ బ్యాగులు ధరించి పార్లమెంటు వెలుపల నిరసన వ్యక్తంచేశారు.



## మరో వెయ్యి సచివాలయాల్లో ఆధార్ సెంటర్లు

ప్రజా గొంతుక డెస్క్ సమర్ధవంతమైన పాలన అందించేలా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకోవాలని, రియల్‌టైమ్‌లో సమాచారాన్ని సేకరించి మిగిలిన శాఖలతో అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు



# కార్యకర్త కుటుంబానికి అండగాబొంపల్లికాంగ్రెస్ పార్టీ

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామానికి చెందిన సంద చిన్న బసప్ప అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యకర్తల ద్వారా అంత్యక్రియల కు ఆర్థిక సహాయము చేయడము జరిగింది..కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తల కు అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,%ళాాజూ% చైర్మెన్ యడవరెడ్డి,దోమ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతకుమార్,బొంపల్లి కాంగ్రెస్ పార్టీ పెద్దలు అంతిరెడ్డి, నర్సింహారెడ్డి, కార్యకర్తలు బాలరాజు, చంద్రశేఖర్,బషీర్,ఇంతయాజ్,భాస్కర్,యాదయ్య,ప్రభు,యాదయ్య, కృష్ణయ్య,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు..

# నూతన అంబులెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ప్రజా గొంతుక ప్రతినిధి:-మక్తల్:-10-12-2024



నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతన అంబులెన్స్ సేవలను ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి మనకు కొత్తగా వచ్చినటువంటి అంబులెన్స్ అన్ని విధాలుగా డెలివరీ పేషెంట్స్ హార్ట్ పేషెంట్స్ పాయిజన్ పేషెంట్స్ కాళ్లు చేతులు విరిగిన పేషెంట్స్ బీపీ పేషెంట్స్ అన్ని విధాలుగా అధునాతనమైన అటువంటి ప్రక్రియ గాల అంబులెన్స్ తీసుకురావడం జరిగింది ప్రతి ఒక్కరూ ప్రమాదానికి గురైన సమయంలో 108 అంబులెన్స్ సేవలను ఉపయోగించుకొవలని మక్తల్ ఎమ్మెల్యే వాకిలి శ్రీహరి కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డాక్టర్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆశ వర్కర్లపై పోలీసుల లాఠీచార్జి అమానుషం ఆశ వర్కర్లకు అండగా ఉంటా

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 10 నర్సంపేట



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశా వర్కర్లకి నెలకు 18 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ తమ న్యాయమైన కోరికలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి నిన్న ఆశ వర్కర్లు మెడికల్ అండ్ హెల్త్ డైరెక్టర్ కార్యాలయం ముందు శాంతియుతంగా నిరసన చేస్తుంటే పోలీసులు ఆడపిల్లలు అని కూడా చూడకుండా వారిపై లాఠీచార్జి చేసి అమానుషంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండించారు..గత కెసిఆర్ ప్రభుత్వం ఆశ వర్కర్లను గుర్తించి 1500 రూపాయలు ఉన్న వేతనాన్ని 10 వేల రూపాయలకు తీసుకెళ్లిందని వారికి సమూచిత స్థానం కల్పించి గౌరవప్రదంగా ఉండటానికి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి పి ఆర్ సి లో జీతం పెరిగే విధంగా కేసీఆర్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటే రేవంత్ ప్రభుత్వం వారితో సర్వేల పేరుతో వెట్టి చాకిరి చేపించుకుంటూ డబ్బులు ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లు ఎవరు అధైర్య పడద్దని వారికి బి ఆర్ఎస్అండగా ఉంటుందని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రభుత్వంపై పోరాడి సాధిస్తామన్నారు

# మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కారంపూడి ధనలక్ష్మి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:హాలియా: డిసెంబర్:10




అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వా) ఆధ్వర్యంలో హాలియాలో పదో వార్డులో హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు, కారంపూడి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతిరోజు దేశంలో ఏదో ఒకచోట మహిళలపై హింస దాడులు, హత్యాచారాలు, హత్యలు, జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు పాలకులు మారిన మహిళలపై జరిగే దాడులను అరికట్టలేకపోతున్నారని అన్నారు హింసకు మూలమైన మద్యం, డ్రగ్స్, ఇతర మత్తు పానీయాలను పబ్బులను నియంత్రించడంలో పాలక ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు మహిళా ఆరోగ్యం విద్యకు కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో 25% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో లక్ష్మి, పారిజాత, మల్లీశ్వరి, నాగమ్మ, హాస్య,పుష్ప ,ప్రసన్న ,కావేరి ,నందిని, సంధ్య, తదితరులు పాల్గొన్నారు

# ఆశా వర్కర్లపై పోలీసుల ప్రవర్తన సరికాదు - శ్రీరాములు అందెల

తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ నాడే మహిళలపై విచక్షణ కోల్పోయి దాడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ యంత్రాంగం - శ్రీరాములు అందెల
వెంటనే ఆశా వర్కర్లకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి - శ్రీరాములు ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 10 చిక్కిరి శ్రీకాంత్



అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం 18000 రూపాయల ఫిక్స్డ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ కోఠి లోని డిఎంఈ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు ఆందోళనకు దిగారు. అరెస్టు చేసే క్రమంలో మహిళా పోలీసులు ఉన్నా కానీ...మగ పోలీసులు ఆశా వర్కర్లను ఈడ్చుకుంటూ వెళ్తూ, అసభ్య పదజాలంతో బూతులు తిట్టారు, అలాగే ఆశా వర్కర్ల పై చేయి చేసుకుంటూ డీసీఎం లోకి ఎక్కించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ మహేశ్వరం నియోజకవర్గ కార్యాలయంలో మాట్లాడుతూ ఆశా వర్కర్లపై పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించడం సరికాదన్నారు, తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ నాడే మహిళలపై విచక్షణ కోల్పోయి దాడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ యంత్రాంగం మరియు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఆశా వర్కర్లకు క్షమాపణ చెప్పాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆశా వర్కర్లను రోడ్డున పడేస్తే, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి గద్దెనెక్కిస్తే మళ్లీ ఈ ప్రభుత్వం కూడా బిఆర్ఎస్ తరహాలోనే పాలన సాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు స్వయానా రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ప్రతి నెల 18 వేల రూపాయలు ఫిక్స్డ్ జీతము తో పాటు, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీ కొరకు చేస్తున్నటువంటి ఆశా వర్కర్ల న్యాయమైన పోరాటానికి రేవంత్ సర్కార్ దిగి రావాలన్నారు. ఇప్పటికే ఏడాది కాలంలో ఆశా వర్కర్లు అనేకసార్లు రోడ్డెక్కారని ఇకనైనా ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయం

# దేశానికి రైతు వెన్నుముక లాంటోడు అలాంటి రైతులకు కష్టాలు వస్తే అర క్షణం కూడా ఆలోచించకుండా హుటా హుటిగా ఘటన స్థలానికి చేరుకొని రైతన్నల సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ప్రతినిధి:-మక్తల్:-10-12-2024



నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం వడ్వాట్ స్టేజి వద్ద ధర్నా చేసిన రైతులు విషయాన్ని తెలుసుకొని హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సంభందిత రైతులతో వారియొక్క సమస్యను తెలుసుకొన్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ డా వాకిటి శ్రీహరి గారులి అనంతరం గౌరవ ఎమ్మెల్యే గారు రైతుల సమస్య విన్నాక సంబంధిత అధికారులతో మాట్లాడి రైతుల యొక్క పత్తిని కొనుగోలు చేయాల్సిందేనని అన్నారు సంబంధిత అధికారులతో గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడిన తర్వాత మిల్లు యాజమాన్యంతో మాట్లాడటానికి రైతులు లోడ్ చేసిన పత్తి ట్రాక్టర్ ను స్వయానా ఎమ్మెల్యే గారు నడుపుకుంటూ వెళ్లి మిల్లు యాజమాన్యం తో మాట్లాడగా అందుకు మిల్లు యాజమాన్యం ఖచ్చితంగా అన్ని ట్రాక్టర్ల పత్తి లోడ్లను కొంటామని అన్నారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన గౌరవ ఎమ్మెల్యే గారికి అక్కడ ఉన్న రైతులు అభినందనలు తెలిపారు

# రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో రజత పథకం....

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 10 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామపంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు 9వ తరగతి చదువుతున్న చత్రపతి నాథ్ 2024 డిసెంబర్ 7 %డ% 8తేదీలలో సింగరేణి స్విమ్మింగ్ పూల్ భూపాలపల్లి వరంగల్ జిల్లాలో జరిగిన9వ తెలంగాణ వింటర్ ఇంటర్ డిస్టిక్ చాంపియన్షిప్ .ఈ స్విమ్మింగ్ పోటీల్లో చత్రపతి నాథ్ 50 బటర్ఫ్లైరజత పథకం సాధించాడు .ఈ పోటీల్లో విజయం సాధించిన చత్రపతినాథ్ ను స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ అభినందించారు అంతేకాకుండా రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాధితురాలని పరామర్శించిన మాజీ మంత్రులు

మహిళల పట్ల దాడిని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 10 చిక్కిరి శ్రీకాంత్



రేవంత్ రెడ్డి తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చమని కోరుతూ ఆశ వర్కర్లు నిన్న కోఠి డీఎంఈ ఎదుట చేసిన శాంతియుత నిరసనలో పోలీసుల దాడిలో గాయపడి, ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆశా వర్కర్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి, జగదీశ్ రెడ్డి, మహమూద్ అలీ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి పరామర్శించినారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 10 చిక్కిరి శ్రీకాంత్





మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర బి.ఆర్.యస్ పార్టీ ఆదేశానుసారం మహేశ్వరం నియోజకవర్గం బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందన చెరువు నందు గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- నిన్న సెక్రటేరియట్ లో కొత్తగా ఆవిష్కరించిన తెలంగాణ తల్లి విగ్రహం యొక్క రూపాన్ని మార్చడం మనం అందరం గమనించాలి, అసలు తెలంగాణ తల్లి రూపాన్ని ఎందుకు మార్చారు అంటే ఈ ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు ఈ విగ్రహాన్ని తెలంగాణ ఉద్యమంలో కే.సి.ఆర్ మేధావులు,ఉద్యమకారులు అందరితో కలిసి చర్చించి తయారు చేయించిన విగ్రహం ఆరోజు ప్రతిష్టాపన చేసిన రోజు ఏనుగులు అన్నింటితో ప్రతిష్టాపన చేసుకున్నాం, ఈరోజు మనం చూస్తే ఈ ప్రభుత్వం కే.సి.ఆర్ నమూనాలను చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారు ఉదాహరణకు తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో మార్పులు చేయడం చూసుకోవచ్చు,అలానే తెలంగాణ ఆడపడుచులు గౌరవం బతుకమ్మని ఈరోజు చేరిపివేయడం,బతుకమ్మ చీరలను మాయం చేయడం చూడవచ్చు,నిన్న తెలంగాణ తల్లిని ఘనంగా ప్రతిష్టాపన చేస్కున్నాము అని చెప్పిన తరుణంలో తెలంగాణ ఆడపడుచులు అయిన ఆశ వర్కర్ల పైన దాడి చేయడం " దుష్యాసన పర్వాన్ని " చూసి ఉన్నాము,తెలంగాణ ఉద్యమంలో ఆరోజు కే.సి.ఆర్ ఉద్యమం చేస్తున్నపుడు తెలంగాణ వచ్చుడో కే.సి.ఆర్ సచ్చుడో అన్న నినాదం నిన్న ఫలప్రదం అయిన రోజు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్,డిప్యూటీ మేయర్,ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్లు,కో- ఆప్షన్ సభ్యులు బి.ఆర్.యస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మరియు మహేశ్వరం నియోజకవర్గం స్థాయి బి.ఆర్.యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఉద్యమకారులు,అనుబంధ సంఘాల సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో పండుగ సాయన్న 138వర్ధంతిఘనంగా జరుపుకున్నారు

ప్రజా గొంతుక ప్రతినిధి:-మక్తల్:-10-12-2024




నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ముదిరాజ్ భవనంలో పండుగ సాయన్న గారి 138 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌ" శ్రీ డా"వాకిటి శ్రీహరి గారు...అనంతరం గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పోరాట పండుగ సాయన్న(రాబిన్ హుడ్)గారి పోరాట స్ఫూర్తియే నేటి సమాజానికి మార్గదర్శనం, మీ పోరాట స్ఫూర్తిని ఆయన చూపిన మార్గంలో నడిచి ఆయన ఆశయాలను కొనసాగించడమే మనము ఆయానకిచ్చే ఘన నివాళి అని అన్నారు.. ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ బంధు మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ

బొబ్బిళ్ళ మురళి గురుస్వామి ఆధ్వర్యంలో ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్





చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో మణికంఠ వెంచర్లో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించడం జరిగింది. చౌటుప్పల పట్టణానికి చెందిన బోనకుర్తి బాలచందర్ గురుస్వామి 18వ శబరిమల యాత్ర సందర్భంగా కన్నుల పండగ వేలాదిమంది అయ్యప్ప భక్తుల సమక్షంలో ఘనంగా మహా పడిపూజ శ్రీ అయ్యప్ప స్వామి కి పంచామృత అభిషేకములు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాలచందర్ స్వామిని ఘనంగా స్వాములందరూ ఆశీర్వదించి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చౌటుప్పల పట్టణ గురు స్వాములు తూర్పాటి శంకర్ గురుస్వామి, కామిశెట్టి భాస్కర్ గురు స్వామి, కంచరకుంట్ల వెంకటరెడ్డి గురుస్వామి, ఉప్పు ఆంజనేయులు గురుస్వామి, చింతల సాయిలు స్వామి పందుల స్వామి గురు స్వామి, చెరుకు అశోక్ గౌడ్ గురు స్వామి, తూర్పునూరు నరసింహ గురు స్వామి, అంతటి రాము గౌడ్ గురు స్వామి, పెద్దగోని రమేష్ గౌడ్ స్వామి, సుక్క సుదర్శన్ స్వామి, పోల్దాసు నాగేష్ స్వామి, కందుల వెంకటేష్ స్వామి, దేశగోనిరాజు స్వామి, తిరందాసు జగన్నాథ్ స్వామి, తదితర అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల ఉచిత శిక్షణ శిబిరాన్ని సందర్శించిన జిఎస్ఆర్ కృష్ణ

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 10 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం గ్రామంలో బీసీ కమిటీ హాల్ లో పుట్టగొడుగుల ఉచిత శిక్షణ శిబిరాన్ని సందర్శించిన యూనియన్ ఆర్ సిటీ ముచ్చుంతల్ డైరెక్టర్ జి ఎస్ ఆర్ కృష్ణా గారులితేదీ 10 డిసెంబర్ 2024 మంగళవారం రోజున మహేశ్వరం గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్లో యూనియన్ రసేటి ముచింతల్ స్వర్ణ భారత్ ట్రస్ట్ జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ మరియు మల్లారెడ్డి ఇన్స్టిట్యూషన్స్ సౌజన్యంతో పుట్టగొడుగుల పెంపకం ఉచిత శిక్షణ శిబిరాన్ని యూనియన్ ఆర్టిసిటీ ముచ్చింతల్ డైరెక్టర్ జి.ఎస్.ఆర్ కృష్ణ సందర్శించారు మహేశ్వరం మండల ఏపిఎం సత్యనారాయణమరియు ప్రోగ్రాం కోర్స్ కోఆర్డినేటర్ శివ ట్రైనింగ్ మాస్టర్ చంద్రమోహన్ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది ఈ ఉచిత శిక్షణ శిబిరంలో స్త్రీలు పురుషులు అధిక సంఖ్యలో నేర్చుకొని మంచి అవకాశాలున్న పుట్టగొడుగులు ఉత్పత్తి చేయాలని వారు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని రుణాలు ఇప్పిస్తామని అన్నారు ట్రైనింగ్ లో భాగంగా 10వ రోజు స్వర్ణ భారత్ ట్రస్టు ద్వారా ప్రాంగణంలో నిర్మిస్తున్న పుట్టగొడుగుల పెంపకం క్యాంపస్ సందర్శించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ క్లస్టర్ సురేష్ సార్ మహేశ్వరం గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు దొడ్డ కృష్ణ యాదవ్ మహేశ్వరం మండల ముస్లిం కమిటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా మహేశ్వరం గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యురాలు ప్రేమ లత మహిళలు పాల్గొని విజయవంతంగా జరుపుకోవడం జరిగింది

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్





ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకంతెలంగాణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు మధిరలో బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగినది ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ తెలంగాణ అస్తిత్వానికి ప్రత్యేకగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాము అటువంటి విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానిస్తూ కాంగ్రెస్ పార్టీ గుర్తును పోలినటువంటి విగ్రహాన్ని ఏర్పాటు చేయటం తెలంగాణ వాదానికి ద్రోహం చేయటమే ఇతర రాష్ట్రాలలో ఉన్న విగ్రహాలు కానీ భారతమాత విగ్రహం కానీ ఉన్నటువంటి రూపాన్ని ఆనాడు తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా కెసిఆర్ మరియు మేధావులు అందరు కలిసి విగ్రహాన్ని తయారు చేయించినారు అటువంటి విగ్రహ ప్రతిష్టను తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చుతూ కాంగ్రెస్ చర్యలను ఆయన ఖండించారు.ఈ కార్యక్రమంలో చింతకాని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య ఎరుపాలెం మండల అధ్యక్షులు పంభి సాంబశివరావు గారు ఉద్యమ నాయకులు గడ్డం భద్రయ్య మధిర మాజీ మార్కెట్ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు మధిర పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు చింతకాని మండల కార్యదర్శి వెంకట రామారావు వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు మాజీ రైతుబంధు కన్వీనర్ చావా వేణు మాజీ వైస్ ప్రెసిడెంట్ దోకుపర్తి సత్యంబాబు కౌన్సిలర్ వై అప్పారావు వంకాయలపాటి నాగేశ్వరరావు ఆళ్ల నాగబాబు కటికల సత్యనారాయణ రెడ్డి ఉమామహేశ్వర్ రెడ్డి వేల్పుల శ్రీనివాసరావు పరిస శ్రీనివాసరావు మోష వేల్పుల శివ రమేష్ సురేషు జగన్నాథ చారి నాగులవంచ రామారావు పట్టాభిరామ శర్మ మదర్ కందుకూరి నాగబాబు తిమోతి గోపి చీదిరాల రాంబాబు సత్యనారాయణ తదితరులు బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హక్కులను కల్పించడమే కాదు,రక్షణ కల్పించాలి

హక్కులు హరించ పడితే సమాజం ప్రమాదంలో పడుతుందిపాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ: డిసెంబర్:10






ప్రభుత్వం మానవ హక్కుల తో పాటు మహిళలకు ప్రత్యేకమైన హక్కులను కల్పిస్తున్నారు కానీ వాటికి రక్షణ కల్పించడంలో విఫలమవుతున్నాయని, హక్కులు హరించబడితే సమాజం ప్రమాదంలో పడుతుందని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు.మంగళవారం డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నల్లగొండ పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో మానవహరాన్ని నిర్వహించి హక్కుల పట్ల వారికి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఐక్యరాజ్యసమితిలో మానవ హక్కుల పై నిరంతరం చర్చలు జరుపుతూ మానవ జీవన వికాసానికి కావలసిన అనేక నూతన హక్కులను అందిస్తుంది. కానీ రోజురోజుకు జీవించే హక్కు ప్రమాదంలో పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం నిరంతరం హక్కులను హరించి వేస్తుందని వారన్నారు. ఐక్యరాజ్యసమితిలో భారతదేశ పాలకులు పుంకాను పుంకాలుగా ప్రసంగాలు ఇస్తారు కానీ తమ దేశంలో మహిళపై జరుగుతున్న ఆకృత్యాలపై గాని,దళితులపై జరుగుతున్న దాడుల పై గాని ఏనాడు స్పందించరని,ఉత్తర భారత దేశంలో మహిళపై అత్యాచారాలు తీవ్రమయ్యాయని వీటిపైన మోడీ ప్రభుత్వం ఏనాడు నోరు మెదుపదని వారన్నారు.దేశంలో రోజురోజుకు కులోన్మాధ హత్యలు, మహిళపై అత్యాచారాలు తీవ్రమయ్యాయని రోజురోజుకు మహిళ పట్ల క్రైమ్ రేటు పెరిగిపోతుందని అందుకు నిదర్శనం జాతీయస్థాయి క్రైం నివేదికే నిదర్శనం అన్నారు. ఆదివాసి గిరిజన మహిళలపై ఆకృత్యాలు ఎక్కువ అయ్యాయని వారి పట్ల ప్రభుత్వాలు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని ప్రభుత్వం వారికి ప్రత్యేకమైన రక్షణ కల్పించాలని కోరారు. పార్లమెంటులో మహిళ కోసం పదుల చట్టాలు రూపొందించారు గాని ఆచరణలో అమలు కావడం లేదని వారు అన్నారు. భారత రాజ్యాంగం హక్కుల విషయంలో ఎలాంటి కులమత లింగ వివక్షత పాటించరాదని చెబుతున్నా మహిళలు హక్కులను పొందే విషయంలో తీవ్రమైన వివక్షతలకు గురవుతున్నారని ఆమె అన్నారు.దేశం నలుమూలల రోజుకు పదుల సంఖ్యలో అత్యాచారాలు జరుగుతున్న నిరోధించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు మంత్రులు నేరస్తులకు రక్షణ కల్పిస్తూ మహిళల పట్ల వివక్షత చూపుతున్నారని వారన్నారు.ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండా అనురాదా, సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, కారంపూడి ధనలక్ష్మి, చెనబోయిన నాగమణి, పాదురు గోవర్ధన ,మేకల వర్ణ, ఎండీ సుల్తానా ,జిల్లా కమిటీ సభ్యులు కానుకుంట్ల ఉమారాని, కౌసల్య, శశికళ ,జంజిరాల ఉమా, రామలింగమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

# ముదిరాజులందరూ ఏకతాటిపై ఉండాలిప్రతి ఒక్కరు పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్గండీడ్ డిసెంబర్ 10



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోనిముదిరాజులందరూ ఏకతాటిపై ఉండి ముందుకు సాగాలని ప్రతి ఒక్కరు పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకొని సమాజ శ్రేయస్సుకోసం పాటుపడాలని అన్నారు.మంగళవారం నాడు మండల కేంద్రంలో పండుగ సాయన్న 134వ వర్ధంతిని పురస్కరించుకొని పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షులు పలువురు మాట్లాడుతూ పటేల్ పట్వారి పెత్తందారుల దోపిడీ అరాచకాల నుండి సామాన్య ప్రజలకు బాసటగా నిలిచిన వ్యక్అన్నారు సాయన్న అని అన్నారు, దేశ్ముఖులు దొరలు సామాన్య ప్రజల నుండి దోచుకున్న సొమ్మును తిరిగి దొరల దగ్గర నుండి సామాన్య ప్రజలకు పంచిపెట్టిన మహానుభావుడని అన్నారు. ఈ కార్యక్రమంలో. ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షులు గిరిమోని అంజిలయ్య. బంటు ఆంజనేయులు. దోమ వెంకటేష్. గిరిమోని లక్ష్మీనారాయణ. తిరుపతయ్య, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు వెంకటయ్య. ఏవి రాములు. గిర మోని శ్రీనివాసులు. వెంకటయ్య. వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్









మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన చెక్కులను మధిర పట్టణ, మండల గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మూడు లక్షల రూపాయల విలువ గల చెక్కులను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య పట్టణ కాంగ్రెస్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు బొల్లెద్దు రాజేంద్ర కోట నాగరాజు కోట డేవిడ్ ఆదిమూలం శ్రీనివాసరావు మైలవరపు చక్రి మరియు వివిధ హెూదాలలోని పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించిన నరసింహ రావు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని జెడ్పీహెచ్ఎస్ కోయలగూడెం పాఠశాలలో చౌటుప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ నరసింహారావు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ మరియు మైనర్లు వాహనములు ఉపయోగించడం వలన కలిగే నష్టాలు డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం వల్ల వారికి మరియు వారి వల్ల ఇతరులకు కలిగే ఇబ్బందులు గురించి వివరించారు ఆన్లైన్ ఫోన్ చాటింగ్ సోషల్ మీడియా వల్ల జరిగే నష్టాల గురించి వివరించి జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం



-కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పలు కాలనీల ప్రజలు వారి కాలనీలలో సిసిరోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు, బోర్వెల్స్ తదితర సమస్యలపై నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కి వినతి పత్రాలు ఇచ్చి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించి త్వరలోనే వారి సమస్యలను పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిదంగా కొంతమంది పలు శుభకార్యాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లి ఆంజనేయులు, యాదగిరి, మానెయ్య, బిక్షపతి, బ్రహ్మ చారి, మధు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పట్కర్‌ఖాత్రిసమాజ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10 (ప్రజా గొంతుక)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లోని ఎస్.ఎస్.కె పట్కర్ ఖాత్రి సమాజ్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ దండమూడి లోని నివాస కార్యాలయం వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శెట్కార్లకు అడ్వాన్స్ గా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తూ సభ్యులందరూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని వారికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు..ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు దగుడు ప్రశాంత్, వైస్ ప్రెసిడెంట్ గోరక్ మధు, ప్రధాన కార్యదర్శి మింగి అశోక్, జాయింట్ సెక్రెటరీ పవర్ సతీష్ కుమార్, ట్రెజరర్ పవర్ రాకేష్, సభ్యులు కిషన్, నర్సింగ్, విజయ్ కుమార్, శివకుమార్, మోహన్, సాయి,జగదీష్, అజయ్, శంకర్, శ్రావణ్, మధు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగవరం ఆటో యూనియన్ అధ్యక్షులుగా శంకర్ ముదిరాజ్

మేడ్చల్ డిసెంబర్ 10 (ప్రజా గొంతుక)



మేడ్చల్ లో జరిగిన మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం ఆటో యూనియన్ ఎన్నికల్లో శ్రీరంగవరం గ్రామానికి చెందిన దాది శంకర్ ముదిరాజ్ ను ఆటో యజమానులు అందరు కలసి ఏకగ్రీవంగా అధ్యక్షులు గా ఎన్నుకున్నారు.ఎన్నికల అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ ఆటో యజమానులకు జరుగుతున్న అన్యాయంపై అధికారులతో మాట్లాడి తగు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలియజేశారు. ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకున్నందుకు ఆటో యజమానులందరికీ ధన్యవాదాలు తెలియజేసారు.అనంతరం తన మిత్రలు కొరివి బాల్ రాజ్, జిన్నారం అశోక్, నాగారం కుమార్, పోన్నబోయిన రవి, రాళ్లకత్య వినోద్ తదితరులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు.

## అన్ని తరాలకు గొప్ప కరదీపిక భగవద్గీత




-రామకోటి రామరాజు

గీతా జయంతిని పురస్కరించుకుని కృష్ణ, అర్జునుడు, భగవద్గీత పుస్తకం చిత్రాలను అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా చిత్రించి మంగళవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న కళారత్న సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మనిషిలోని నిరాశను పోగొట్టి ఆశాజీవిగా మారుస్తుందన్నారు. భగంతుడు స్వయంగా గానం చేయబట్టి అది భగవద్గీత అయిందన్నారు. నేటి తరానికే కాదు రాబోయే ఎన్నో తరాలకు భగవద్గీత ఓ గొప్ప కరదీపిక అన్నారు. తన కర్తవ్యాన్ని తానే నిర్వహించాలని అందులోనే ఆనందం ఉందన్నారు.

## సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



కేశంపేట మండలంలోని తొమ్మిది రేకులలో సింగిల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఉదయం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలు తొమ్మిది రేకుల మాజీ ఉప సర్పంచ్ పంది రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ..గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని,అవసరమైన సహాయం అందించడానికి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.తన జన్మదిన వేడుకలను ఈ విధంగా ఉత్సాహంగా నిర్వహించినందుకు గ్రామస్తులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.,కార్యక్రమంలో పాల్గొన్నవారు:పంది రాంరెడ్డి,గోస్కే అంజనేయులు, ఎం పురుషోత్తం గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలుఈ వేడుకలు గ్రామంలో ఆనందం నింపాయి, అందరి మధ్య సౌహార్ద వాతావరణం నెలకొంది. వేడుకలను విజయవంతంగా నిర్వహించిన ప్రతీ ఒక్కరికి మధుసూదన్ గౌడ్ ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలియజేశారు.

## హేమ త్రివేణి ని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



మధిర మండలం తొర్లపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశీబోయిన లక్ష్మణ్ రాజు శ్రీలక్ష్మి దంపతుల ప్రధమ కుమార్తె చి .ల .సౌ హేమ త్రివేణి ప్రధానం కార్యక్రమంలో పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీ కృష్ణ మధిర మండల యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు కాశి బోయిన శ్రీనివాసరావు తొండల గోపవరం గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ షేక్ కన్నా %శీ% సాహెబ్ నరెడ్ల వెంకటరెడ్డి ఫతేపూర్వపు సంగయ్య యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సాలిక సురేష్ ప్రతాలపు గోపి వేల్పుల సత్యనారాయణ కాశి బోయిన శేషు కుమార్ వేల్పుల సాంబయ్య మైలవరపు చక్రి తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

## మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరిన చెరుకు శ్రీశైలం



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి మునుగోడు మాజీ శాసనసభ సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చెరుకు శ్రీశైలంకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు నిరంజన్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల సింహాద్రి యూత్ కమిటీ అధ్యక్షులు యముడాల సాయికృష్ణ,మాజీ యూత్ కమిటీ అధ్యక్షులు గుడ్డేటి శ్రీకాంత్,పార్టీ సీనియర్ నాయకులు స్వామిడి బాల్ రెడ్డి,దాసరి రామచంద్రం వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సమాజ సేవకై నడుం బిగించిన సమిష్టి సేవా ఫౌండేషన్




ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామం లో ఆదిత్య మెడికల్ హాల్ ఆధ్వర్యంలో సమిష్టి ఫౌండేషన్ వారు కీ, శే " కళ్లెం రోశయ్య కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయడం జరిగినది. రోశయ్య కుటుంబ సభ్యులు సమిష్టి సేవా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సమిష్టి సేవా ఫౌండేషన్ వారు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను చూసి గ్రామ ప్రజలు ఫౌండేషన్ వారికి అభినందనలు తెలిపారు.ఇందులో పాల్గొన్న సమిష్టి సేవా ఫౌండేషన్ ప్రతినిధులు గ్రామీణ వైద్యులు మైలారం రాజు,బండమీది యాదగిరి, తాటి అమర్, నిమ్మల నాగరాజు,మైలారం రాము, పొట్ట రాఘవేంద్ర,పొట్ట పాండు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘనపూర్ /ప్రతినిధి



ప్రజాపాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా క్రీడ పోటీల కన్వీనర్ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో %జవీ జఖూ%- 2024 మండల స్థాయిలో ఉదయం 9:00 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బాలికల మార్చ్ ఫాస్ట్ తో ప్రారంబించడం జరిగింది మొదటి రోజు క్రీడ పోటీలలో భాగంగా మండలములోని గ్రామాలలో జరిగిన క్రీడ పోటీలలో సెలెక్ట్ అయిన బాలికలు హాజరు కావడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో %వీూణూ% అనిల్ కుమార్, %జవీ జఖూ% 2024 క్రీడల మండల ప్రత్యేక అధికారి ప్రశాంత్, %జ×, ూ× , జీబఅఱశీతీ ఎశీశ్రీశ్రీవస్త్రవ ూతీఱఅఎఱజూఞశ్రీ, వీూా% అఫ్జల్, ధర్మసాగర్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబధిత పాఠశాలల %ూణ% లు %ూజు% విద్యార్దులు లు పాల్గొనడం జరిగినది.

# మహేశ్వరం మండల కేంద్రంలో తెలంగాణతల్లి చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 10 చిక్కిరి శ్రీకాంత్



మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం మహేశ్వరం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజు నాయక్ నాయక్ అధ్యక్షతన తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన మహేశ్వరం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులుమండల అధ్యక్షులు రాజు నాయక్ మాట్లాడుతూ :- మార్పు అనేది అభివృద్ధి లో చూపించాలి కాని విగ్రహాలు మార్చడం,పేర్లు మార్చడం కాదని ఈ విగ్రహం తెలంగాణను కించపరిచే లా పూర్తిగా కాంగెస్ తల్లిలా ఉందన్నారు ఎద్దేవాచేశారు.బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల.చెంద్రయ్య మాట్లాడుతూ :- మార్పు మార్పు అంటూ కేసీఆర్ చేసిన పథకాలు, టీఎస్ నుండి టీజీ తెలంగాణ తల్లి విగ్రహం ఇవి మార్చడం కాదు,మీకు సాధ్యమైతే ప్రజలకు మేలు చేసే అభివృద్ధిలో పనుల్లో మార్పు చెయ్యండి,ఇదివరకు ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం తెలుగు విగ్రహానికి దీటుగా ఉండేదని అన్నారు.కార్యక్రమంలోమాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపిటిసి లు సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అలాగే బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగపాటి నవీన్. మంత్రి రాజేష్ ,స్వర్ణగంటి ఆనందం, జాన్ రెడ్డి,కర్నాటి మనోహర్,దుడ్డు కృష్ణ యాదవ్,ఆదిల్ అలీ, స్లీవా రెడ్డి, కాడమోని ప్రభాకర్, పి బాలయ్య రవి నాయక్,అంజయ్య గౌడ్,బొల్లాపాక యాదయ్య, పాండు నాయక్, మోహన్ నాయక్, మోతే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల మున్సిపాలిటీలోని తంగడిపల్లి చౌటుప్పల్ మండలంలోని మల్కాపూర్ ,జై కేసారం గ్రామాలలో తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ దురాలోచనలో తెలంగాణ తల్లి విగ్రహ రూపు మార్చడాని వ్యతిరేకిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిరసన పత్రం అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి మండల మాజీ రైతుబంధు అధ్యక్షులు కొత్త పర్వతాలు యాదవ్,మాజీ జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి అల్మాసిపేట కిష్టయ్య మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు టౌన్ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన వెంకటేష్ యాదవ్ ముటుకుల్లోజు దయాకరా చారి తాడూరు పరమేష్ ఉడుగు మల్లేష్ గౌడ్ సుర్వి మల్లేష్ గౌడ్ బొంగు స్వామి గౌడ్ చలమందరాజు వివిధ గ్రామాల ముఖ్యులు మున్సిపాలిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 15 న జరిగే సిపిఎం గొప్ప బహిరంగ సభను జయప్రద చేయండి

/ఎండి జహంగీర్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు చౌటుప్పల మున్సిపాలిటీలో డిసెంబర్ 15 16 17 తేదీలలో నిర్వహించుకోవడం జరుగుతుంది ఈ మహాసభల సందర్భంగా సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కమిటీ చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 15వ తేదీన జరిగే గొప్ప బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీని చౌటుప్పల్ పట్టణ కమిటీ ఆఫీసు నుండి చౌటుప్పల్ పట్టణం ప్రదర్శనగా తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. తదనంతరం కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బూర్గు కృష్ణారెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటీ మండల కమిటీల జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ ఉద్యమాల పురిటినీళ్ల చౌటుప్పల లో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం పార్టీ మూడవ మహాసభ లో జిల్లాలో ఉన్నటువంటి ప్రజా సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని ఈ మహాసభల సందర్భంగా డిసెంబర్ 15న జరిగే గొప్ప బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ జిల్లా నాయకులు బట్టుపల్లి అనురాధ ఎండి పాషా బండారు నరసింహ గంగాదేవి సైదులు చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ చీర్క సంజీవరెడ్డి బొజ్జ బాలయ్య దండ అరుణ్ కుమార్ పల్లె మధు కృష్ణ బత్తుల దాసు ఆకుల ధర్మయ్య అవ్వా రీ రామేశ్వరి ఎండి రేష్మ పల్లె శివ తూర్పునూరి మల్లేశం బొడ్డు రాజు యు రమేష్ శ్రీను రాగిరి కిష్టయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

# దిగ్విజయంగా రెండు సంవత్సరాల పూర్తయిన అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్




కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంటలో గత రెండు సంవత్సరాలనుండి అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యాన్నదానం జరుగుతుంది తేదీ 12 12 2024 నాటికి రెండు వసంతాలు పూర్తి అయినది తెలుపుటకు సంతోషిస్తున్నాము మాకు ఈ రెండు సంవత్సరాల కాలంలో నిత్యాన్నదానానికి సహకరించిన దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాం ఈ రెండు సంవత్సరాల కాలంలో బొమ్మల గుడి అభివృద్ధికి సహకరించిన దేవాలయం ట్రస్టీలైన కొండూరు వారి కుటుంబ సభ్యులకు మరియు దాతలకు అన్నపూర్ణ సేవా సమితి తరపున నమస్సుమాంజలులు తెలుపుతున్నాము ఇకనుండి కూడా శివాలయంలో జరుగుతున్న నిత్యాన్నదానానికి దాతలు సహకరించాలని వారికి విశ్వేశ్వర స్వామి కృపా కటాక్షాలు కలగాలని అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తెలియజేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలి.

సి వై పుల్లయ్య డిమాండ్..... ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్




వైరా విక్రమ్ భవనంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు సి వై పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తగ్గించిన బస్సుల సంఖ్యను పెంచాలని ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కలిగించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్11వ తేదీన హైదరాబాదులో బస్సు భవనం నందు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనే జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్నీ, గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలనూ ఇవ్వాలన్నారు.అర్హులైన వారందరికీ ప్రభుత్వ వాగ్దానం ప్రకారం పెన్షన్లు ఇవ్వాలన్నారు.రైతాంగ రుణాలను రద్దు చేయాలన్నారు. కొత్త రుణాలు ఇవ్వాలి. పంటల భీమా పథకం జూలై ఆగస్టు నెలల్లోనే అమలు చేయాలన్నారు.వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అందాలన్నారు . 20 ఎకరాల లోపు వున్న వారిని ఎంపిక చేసి 10 ఎకరాల వరకు రైతు భరోసా అందించాలన్నారు.కౌలు రైతుల గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలన్నారు.ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12 వేల రూ?ల జీవన భృతిని వెంటనే అమలు చేయాలన్నారు . జీవన వ్యయానికి అనుగుణంగా పెంచాలన్నారు.భవన నిర్మాణ కార్మికులకూ ఇతర అసంఘటిత కాంట్రాక్టు కార్మికులకూ సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాలన్నారు స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు .నిరుద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలన్నారు .పోడు సాగుదారులందరికీ పట్టాలనూ సాగు హక్కులనూ కల్పించాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ వైరా డివిజన్ కమిటీ కార్యదర్శి కె అర్జునరావు పార్టీ డివిజన్ సెక్రటరియట్ సభ్యులు ఎలదండి బాబు పార్టీ పట్టణ నాయకులు హన్మంతరావు కన్నెగంటి నవీన్ గ్రేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిసంస్థాగత ఎన్నికల పర్వం-2024 నియోజకవర్గ స్థాయి సమావేశం

ప్రజా గొంతుక డిసెంబర్ 10 నర్సంపేట




నర్సంపేట పట్టణం వాసవి కళ్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024 జిల్లా కో-రిటర్నింగ్ ఆఫీసర్ గుడిపూడి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంస్థాగత ఎన్నికల పర్వం-2024 నియోజకవర్గ స్థాయి కార్యశాలకు ముఖ్య అతిథిగా హాజరైన సంస్థానత ఎన్నికల పర్వం జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ వేముల నరేందర్ రావు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇప్పటివరకు నర్సంపేటలో నియోజకవర్గంలో 27 వేల పైచిలుకు సభ్యత్వాలు జరిగాయని ఇందుకోసం కష్టపడ్డ ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అదే ఉత్సాహంతో ఈనెల 15వ తేదీ వరకు బూత్ కమిటీలను 100% పూర్తిచేసి మండల ఎన్నికల పర్వం కు అర్హత సాధించాలని తెలియజేశారు. అలాగే క్రియాశీల సభ్యత్వం పొందాలనుకునే వారు కనిసం 25 మందిని పార్టీ సభ్యత్వాన్ని ఇప్పించి క్రియాశీల సభ్యత్వం పొందాలని తెలియజేశారు. అనంతరం వారు బూత్ కమిటీల అర్హత మరియు క్రియాశీల సభ్యత్వ దరఖాస్తులను పరిశీలించి తదుపరి చేయవలసిన కార్యాచరణను మండల అధ్యక్షులకు మండల ఎన్నికల అధికారులకు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సంపేట కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు , నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారావు , జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ జిల్లా క్రియాశీల సభ్యత్వ ఇన్చార్జి ఎరుకల రఘునా రెడ్డి , జిల్లా సంస్థగత ఎన్నికల కో-రిటర్నింగ్ ఆఫీసర్ గడ్డల కుమార్ గారు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు గారు, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ట రామచంద్ర రెడ్డి , ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బానోతు వీరన్న , జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ , నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు జుర్రు రాజు యాదవ్ , బోడ గొల్య నాయక్ , రూరల్ మండలం అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ , చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంక దువ్వ రంజిత్ , నెక్కొండ మండల అధ్యక్షులు అశోక్ , నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కొంపల్లి రాజు గారు, గూడూరు సందీప్ అలాగే వారితోపాటు మండల ఎన్నికల ఇన్చార్జీలు, సహా ఇంచార్జీలు, జిల్లా నాయకులు, నియోజకవర్గస్థాయి నాయకులు, మండల నాయకులు పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో పథకం అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ టౌన్





జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో మహిళ సాధికారత ఆద్వర్యం లో బేటి బచావో బేటి పడావో పథకం లోని భాగంగా, రాయికల్ లో జరుగుతున్న ధనలక్ష్మి మండల సమాఖ్య మీటింగ్ సందర్భంగా, జిల్లా మహిళా సాధికారత కేంద్రం- జగిత్యాల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత గురించి, భేటీ బచావో బేటి పడావో పథకం గురించి, ఆడపిల్ల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ ల గురించి, మొబైల్ మరియు సోషల్ మీడియా దుష్ప్రభావం గురించి, బాల్యవివాహాల నిషేధ చట్టం మరియు మహిళ రక్షణ చట్టాల గురించి వివరించడం జరిగింది, హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి కూడా వివరించడం జరిగింది,100,112,181,14567,1098 సఖి సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ ,సీనియర్ సిటిజన్స్ గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీఎం- శ్రీనివాస్ చక్రవర్తి సీ.సీ- సుజాతసీ.సీ- కమల కుమారిసీ.సీ- గంగమనిసీ.సీ- శ్రీనివాస్, డి.హెచ్.ఇ.ఓ స్టాఫ్ మరియు వివో, వివో ఏ లు మహిళలు పాల్గొన్నారు.ధన్యవాదాలు జిల్లా మహిళా సాధికారత కేంద్రం- జగిత్యాల



## రుద్ర లావణ్య సంవత్సరిక కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 10 నర్సంపేట

నర్సంపేట మాజీ ఎంపీపీ %ు% బిఆర్ఎస్ పార్టీ నాయకులు,13వ వార్డు కౌన్సిలర్ రుద్రవరం ఓం ప్రకాష్ %ు% మల్లేశ్వరి కుమారుడు రుద్ర వంశీకృష్ణ సతీమణి రుద్ర లావణ్య గత సంవత్సరం కింద మరణించినారు .క్రీ"శే రుద్ర లావణ్య సంవత్సరిక కార్యక్రమానికి హాజరై లావణ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి , నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ , మున్సిపల్ కౌన్సిలర్స్,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి సేవలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



పెద్ద అంబర్ పేట్ లో చండూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట సత్యం గురు స్వామి నివాసం ఉండే సదాశివ ఎవెన్స్ లో జరిగిన శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.మహా పడిపూజకు హాజరైన రాజగోపాల్ రెడ్డి కి ఆశీర్వచనం చేసిన గురు స్వాములు.అయ్యప్ప స్వామి కి అభిషేకం తో పాటు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## షాది ముబారక్ చెక్కును అందజేసిన వార్డు ఇంచార్జ్ అనీఫ్

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్ డిసెంబర్ 09



హుజూర్ నగర్ పట్టణంలోని దద్దనాల చెరువు కాలనీకి చెందిన షేక్ అశ్రఫ్ కి సోమవారం మొదటి వార్డు ఇంచార్జ్ అనీఫ్ షాదీ ముబారక్ చెక్కు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, కుల మత బేధాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికి సంవత్సరకాలం అయిందని ప్రజా ప్రభుత్వంలో ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం మొదలుకుని 500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ మరియు ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతు భీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.




## దళితులలు ఐక్యంగా హక్కులను సాధించుకోవాలి

-మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10 (ప్రజా గొంతుక)

మాలలందరూ ఒక తాటిపై నిలబడాలని వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి అన్నారు.మాల మహానాడు మల్కాజిగిరి నియోజకవర్గం అధ్యక్షురాలు గౌరీ శ్రీ ఆధ్వర్యంలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చిక్కుడు గుండాల, జాతీయ మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, మాల మహానాడు స్టేట్ సెక్రటరీ జనరల్ బొల్ల మల్ల నర్సింగ్ రావు,జనరల్ సెక్రటరీ శ్యామ్, మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు రాజ్ కుమార్ లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ... సికింద్రాబాద్ లో నిర్వహించిన మాల మహానాడు సభకు లక్షలాదిగా తరలివచ్చిన మాల సోదరులకు సోదరీమణులకు కృతజ్ఞతలు తెలియజేశారు.బాబా సాహెబ్ అంబేద్కర్ చూపించిన బాటలో నడుస్తూ దళితులందరూ ఐక్యంగా నిలబడి హక్కులను సాధించుకోవాలని సూచించారు.మల్కాజ్గిరి నియోజకవర్గం అధ్యక్షురాలు గౌరీ శ్రీ మాట్లాడుతూ కొంత మంది తమ స్వార్థ రాజకీయాల కోసం ఐక్యంగా ఉన్న దళితులను విడిదీసే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రిజర్వేషన్ పేరుతో దళితుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని వాపోయారు.ఈ సమావేశంలో అధ్యక్షులు పి భరత్, ప్రధాన కార్యదర్శి పి ఆకాశ్, వైస్ ప్రెసిడెంట్ టివి ప్రభాకర్ రావు, సెక్రెటరీ జి రజిని, కోశాధికారి ఎస్ ఎస్ నర్మదా భాయి , ఆర్గనైజర్ శాంతి నాథ్, అడ్వైజర్ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల రక్షణతోనే ఆత్మగౌరవం




ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

సర్వజన హక్కుల రక్షణతోనే ఆత్మగౌరవం లభిస్తుందని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత సోమగాని నరేందర్ గౌడ్, హైకోర్టు న్యాయవాది ఇస్లావత్ బాలాజీ నాయక్ లు అన్నారు. డిసెంబర్ 10 అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం హుజూర్ నగర్ లో ప్రపంచ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ధారా మనోహర్ అధ్యక్షతన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమగాని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ మనిషి మనిషిగా జీవించడానికి హక్కులు అత్యవసరం కానీ అవి అనేక సందర్భాలలో ఉల్లంఘనలకు గురవుతున్నాయని కులం ఆధారంగా మనుషులపై వివక్షత చూపడం భారతదేశంలో అనేక దశాబ్దాలుగా కొనసాగిందన్నారు. బాలికలు, స్త్రీలు మరియు వృద్ధులపై హింస పెరుగుతుందని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో పేర్కొనడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఇటీవల జైల్లో కూడా షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన వారిని మరుగుదొడ్లు శుభ్రం చేయించడం మరియు నీటి ట్యాంకులను కడిగించడం వంటి విషయాలను భారత సర్వోన్నత న్యాయస్థానం కూడా తప్పు పట్టిందన్నారు. కాలం చెల్లిన చీకటి చట్టాలను, సెక్షన్లను రద్దు చేయాలని, భారత్ లో మానవ హక్కుల కమిషన్ ను మరింత బలోపేతం చేయాలనీ అంతేకాకుండా అన్ని విషయాలలో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించి ప్రజాస్వామిక వాతావరణాన్ని ఏర్పరచినప్పుడే మానవ హక్కులు రక్షించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం మండల అధ్యక్షుడు పందిరి యల్లారెడ్డి, సామాజిక కార్యకర్త లింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గృహ కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలి

రాష్ట్ర గృహ కార్మికుల యూనియన్ జిల్లా కోఆర్డినేటర్ కాస అనసూర్య రాష్ట్ర గృహ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



గృహ కార్మికులకు సమగ్ర చట్టాల ను అమలు చేయాలని రాష్ట్ర గృహ కార్మికుల యూనియన్ సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ కాస అనసూర్య అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పనిచేసే యజమానుల గృహాలను పని ప్రదేశాలుగా గుర్తించాలని గృహ కార్మికుల కోసం సమగ్ర చట్టం అమల్లోకి తీసుకొచ్చి కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. గృహ కార్మికులుగా పనిచేస్తున్న వర్కర్లకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి గృహ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ లను మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్రంగా జీవించే హక్కులుంటాయి కానీ అనేక సందర్భాల్లో ఆ హక్కులను ఎవరు గౌరవించడం లేదని సాటి మనిషిని మనిషిలాగా చూడటం లేదని కొన్ని సందర్భాల్లో సమాజం కూడా హక్కుల్ని హరించి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయపరమైన వివక్షత ఉండకూడదని అన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన విద్యా, సమానత్వ, స్వాతంత్ర్యం హక్కు లను కల్పించాలని అలాగే గృహ కార్మికులకు ఇస్ఐ, పిఎఫ్ కల్పించి కనీస వేతనాలు అమలు చేయాలని, గృహ కార్మికులను కార్మికుల్లాగా గుర్తించాలని ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ కార్మికుల యునియన్ జిల్లా అధ్యక్షురాలు పాల్వాయి సుహాసిని, ఉపాధ్యక్షురాలు ఎన్,పద్మ, జిల్లా కోశాధికారి కొమ్మ రాజు నాగమ్మ, జిల్లా కార్యదర్శి శారద, నిర్మల, మల్లికా, రేణుక, రాములమ్మ, మరియమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్పు దోమ మండల స్థాయిలో దిర్సంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి ప్రైజ్

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



దోమ మండలంలో సీఎం కప్పు మండల స్థాయి ముగింపు పోటీలలో, దిర్సంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడల్లో గెలుపొందినందుకుగాను బి. వెంకటయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు గోపాల్ విద్యార్థులను అభినందించారు. కొ-క్కో గర్ల్స్ మొదటి ప్రైజ్ దిర్సంపల్లి ఉన్నత పాఠశాల, కొక్కో బాయ్స్ మొదటి ప్రైస్ దిర్సంపల్లి ఉన్నత పాఠశాల, కబడ్డీ బాయ్స్ దిర్సంపల్లి మొదటి ప్రైజ్ ,అలాగే 100 మీటర్స్ ఫస్ట్ ప్రైస్ సంగీత, 200 మీటర్స్ ఫస్ట్ ప్రైస్ సంగీత, 100 మీటర్స్ బాయ్స్ లో ఫస్ట్ ప్రైస్ వినయ్, 200 మీటర్స్ లో బాయ్స్ సెకండ్ ప్రైస్ భరత్ ,బహుమతులు సాధించారు. ఇలాంటి ప్రైజులు భవిష్యత్తులో ఇంకా సాధించాలని విద్యార్థులు మంచి క్రీడాకారులుగా ఎదగాలని దిరసంపల్లి గ్రామానికి చెందిన యువకులు ,గ్రామస్తులు ప్రతి ఒక్కరు వారిని అభినందించారు. అలాగే మోత్కూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు వాలీబాల్ గర్ల్స్ సెకండ్ ప్రైజ్ ,కబడ్డీ బాయ్స్ సెకండ్ ప్రైస్, కబడ్డీ గర్ల్స్ సెకండ్ ప్రైజ్, కోకో గర్ల్స్ సెకండ్ ప్రైజ్ గెలుపొందారు మోత్కూర్ వ్యయము ఉపాధ్యాయుడు నర్సింలు, హెచ్ఎం మల్లేశ్వర్ గారు మాట్లాడుతూ, తమ విద్యార్థుల్లో ఇంకా భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగాలని అభినందించారు.

## తెలంగాణ ఉద్యమ పోరాట స్ఫూర్తికి అవార్డు ప్రదానం

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 9న తెలంగాణ ఉద్యమంలో పోరాట స్ఫూర్తితో చేసిన సేవలను గుర్తించి ప్రముఖ రాజకీయ, సామాజిక విశ్లేషకులు, అభ్యుదయవాది మరియు జర్నలిస్ట్ పాశం యాదగిరి గారికి అవార్డును అందజేసింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఆయనను రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఘనంగా సన్మానించింది.పాశం యాదగిరి గారి పాత్ర తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేకంగా నిలిచింది. ఆయన విశ్లేషణలు, వ్యాసాలు ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాయి. ఈ అవార్డు అందుకోవడం ఆయన చేసిన సేవలకు నిదర్శనమని రాష్ట్ర నాయకులు ఈ సందర్భంగా అభినందించారు.కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నాయకులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు.

## రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్బన్ లెవెల్ ముఖ్యమంత్రి కప్ పోటీలు ప్రారంభం












విద్యార్థులు క్రీడల పట్ల ఆత్మస్థైర్యం తో రాణించాలి 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

గ్రేటర్ వరంగల్ నగరం రంగశాయి పేట లోని ప్రభుత్వ కళాశాలకు అర్బన్ లెవల్ కప్ జారీ అయిన సందర్భంగా 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించి,ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల పట్ల ఆత్మస్థైర్యంతో ముందుకు పోవాలని, క్రీడలతో విద్యార్థులకు శరీర దృఢత్వం మంచి స్వభావంతో ముందుకు పోవడానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్,ఎంహెచ్ఓ,కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## న్యాయ పోరాటంలో గెలిచిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు అభినందనలు

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ చెసిన సుధీర్ఘ న్యాయపోరాటంలో వేములవాడ మాజీ శాసనసభ్యుడు చెన్నమానేని రమేష్ బాబు భారత దేశ పౌరుడు కాదు అని ఉన్నత న్యాయం స్థానం తీర్పు ఇవ్వడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు . మంగళవారం రోజున స్థానిక పత్రిక విలేకరులతో మాట్లాడుచు వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమానేని రమేష్ బాబు భారత దేశ పౌరసత్వం లేనప్పటికీని ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రభుత్వం నుండి జీతభత్యాలు పొందాడని దీనిపై ప్రస్తుత వేములవాడ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 15ఏళ్ల సుదీర్ఘ న్యాయపోరాటం చేసి విజయం సాధించినందుకు అభినందిస్తున్నట్లు తెలిపారు చెన్నమనేని రమేష్ బాబు తెలంగాణ ప్రభుత్వం నుండి పొందిన జీతభత్యాలతో పాటు అలవెన్సుల రూపంలో పొందిన డబ్బులు తిరిగి ప్రభుత్వానికి జమ చేయాలని జువ్వాడి కృష్ణారావు అన్నారు భారతదేశ పౌరసత్వం కూడా లేనటువంటి వ్యక్తికి టికెట్ ఇచ్చి శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయించినటువంటి టిఆర్ఎస్ పార్టీ పై తగు చర్యలు తీసుకోవాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కమిటీ ఆధ్వర్యంలో దాతకు సన్మానం

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



కేశంపేట మండలం, లింగంధన గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఇటీవల వైభవంగా నిర్వహించబడిన సందర్భంలో తన వంతు సహకారం అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండెల రాజేందర్ రెడ్డిని మంగళవారం ఉదయం శ్రీ రేణుక ఎల్లమ్మ నెల మాసికం సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్నవారు నాగిళ్ల రామస్వామి,నాగిళ్ల కృష్ణ,నాగిళ్ల భాస్కర్,నాగిళ్ల బాలయ్య,నాగిళ్ల నర్సింలు,నాగిళ్ల జంగయ్య,నాగిళ్ల కృష్ణయ్య,నాగిళ్ల పురుషోత్తం,నెల్లికంటి బాలయ్య,నెల్లికంటి ఇస్తారి,నాగిళ్ల శ్రీశైలం,విష్ణు, నరసింహ, శ్రీశైలం,నెల్లికంటి నరసింహ,గ్రామస్తులు,ఈ సందర్భంగా బండెల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,"సాయం చేయడానికి నాకు కల్పించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ప్రజలకు సేవ చేసేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను" అని అన్నారు కమిటీసభ్యులు,మాట్లాడుత"బండెల రాజేందర్ రెడ్డి గారి సేవలు గ్రామ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి. భవిష్యత్తులో మరింత సేవలందించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షిస్తున్నాము" అని పేర్కొన్నారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "ఇలాంటి మహోత్సవాలు గ్రామ ప్రజల సమైక్యతను పెంపొందిస్తాయి. సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణతో పాటు గ్రామ అభివృద్ధికి పునాది వేస్తాయి" అని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కోరుట్లమండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల నాగరాజు

ప్రజా గొంతుక
ప్రతినిధి, కోరుట్ల



ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఆన్లైన్ ఎన్నికల్లో హెూరాహెూరి పోరులో కోరుట్లమండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గెలిచిన కోరుట్ల పట్టణానికి చెందిన కడకుంట్ల నాగరాజు గెలిచారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నా గెలుపు సహరించిన కొమిరెడ్డి కరం ఆజాద్,విజయ్ ఆజాద్ కి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులకు కార్యకర్తలకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.నాకు వచ్చిన ఈ అవకాశానికి యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు

3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభా అనిల్ కుమార్(చిట్టి)
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:తెలంగాణ తల్లి విగ్రహం



తెలంగాణ ఖ్యాతికి,సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తూ ప్రతి ఇంట్లో ఆడబిడ్డలకు ప్రతీకగా నిలుస్తుందని 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభా అనిల్ కుమార్(చిట్టి)కొనియాడారు.తెలంగాణ ప్రజల అస్తిత్వం,ఆత్మగౌరవం,పోరాటం,సమైక రూపం,తల్లి ఆశీర్వాదం అన్ని కలగలిపిన నిండైన రూపమే తెలంగాణ తల్లి రూపమన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన సోనియా గాంధీ ఆశీస్సులతో సీఎం రేవంత్ రెడ్డి కృషితో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ తల్లి విగ్రహా ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల పక్షాన కృతజ్ఞతలు మరియు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు జన్ను షిభా అనిల్ కుమార్ (చిట్టి)తెలిపారు.




## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి హెూంగార్డుల క్షీరాభిషేకం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

హెూంగార్డుల రోజువారి వేతనం 1000 కి పెంపు చేయడంతో పాటు, ప్రమాదవశాత్తు చనిపోతే 5 లక్షల ఎక్స్ గ్రేషియా, విక్లీ పరేడ్ అలవెన్స్ ను రూ. 200కు పెంచడంతోపాటు, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని 2025 జనవరి 1 నుంచి హెూంగార్డులకు వర్తింప చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి, ఈ నెల 6 న హెూంగార్డుల రైజింగ్ డే సందర్భంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ హెూం గార్డ్స్ ఆఫీస్ వద్ద హెూంగార్డులు హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.కార్యక్రమంలో హెూంగార్డు ఆర్ ఐ మల్లేశం, పెద్దపల్లి జోన్ హెూం గార్డ్స్ ఇంచార్జి హెడ్ కానిస్టేబుల్ మనోహర్, హెూం గార్డ్స్ పిఎల్ సి సత్యనారాయణ, కుమార్, బ్రమ్మచారి,శ్రీనివాస్,నర్సయ్య, చంద్రమౌళి, రాము పాల్గొన్నారు.

## సీఎం కప్పు పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కోరుట్ల మండలంలోని అర్బన్ మరియు రూరల్ కు సంబంధించి సీఎం కప్పు పోటీలను మంగళవారం రోజున మునిసిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్ ,వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, కోట్ల మండల ఎంపీడీవో రామకృష్ణ, మండల విద్యాధికారి గంగుల నరేశం, ఎంపీ ఓ కృపాకర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ మరియు డీలు పాల్గొన్నారు.

## దేవేందర్ నగర్ కాలనీలో పి సిద్ధి లింగం గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా మహా పడి అయ్యప్ప పూజ

మేడిపల్లి మండలం/దేవేందర్ నగర్



మేడ్చల్ నియోజకవర్గం లోని పి సిద్ధి లింగం గురుస్వామి మహా పడిపూజ మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. కలిసాభిషేకం, పుష్పాలతో అలంకరించి గురు స్వామి సిద్ధి లింగం, వెంకటేశ్వర్లు, గద స్వామి సతీష్, కన్నె స్వాములు అనిల్, ప్రవీణ్ లఆధ్వర్యంలో కుంకుమార్చన పుష్పాలతో భజనలతో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో మహిళా మణులు పాల్గొని అయ్యప్ప స్వామి వాళ్ళ ఆశీర్వచనాలు తీసుకున్నారు . ఇంకా ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు కొండ శ్రీనివాస్ గారు, ముఖ్య సలహాదారు మంచినీళ్ల శ్రీనివాస్ గారు, మాజీ ప్రధాన కార్యదర్శి చిన్నం గణేష్ గారు, సీనియర్ నాయకులుసోములు, మెడికల్ షాప్ యజమాని బాలకృష్ణ, యువకులుభీమ్,నరేష్ పాల్గొని గురు స్వామి యొక్క ఆశీర్వచనాలు అందుకున్నారు.

## మంత్రి కొండా సురేఖ పై నిరాధారణమైన ఆరోపణలను ఖండిస్తున్నాం

3వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు వీర రవి
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో అక్రమంగా కోడెల విక్రయం జరిగినట్లు మంత్రి కొండా సురేఖ పై వచ్చిన నిరాధారణమైన ఆరోపణలను ఖండిస్తున్నట్లు 3వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు వీర రవి తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా ప్రచారం అవుతున్న తప్పుడు వార్తను ఖండిస్తున్నట్లు తెలిపారు.దేవదాయ శాఖ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తు రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్న దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పై ఓర్వలేక టిఆర్ఎస్ బిజెపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.బీసీ మంత్రి అయిన కొండా సురేఖ పై బురదజల్లే ప్రయత్నం ఇకనైనా మానుకోవాలని టిఆర్ఎస్ బిజెపి నాయకులకు 3వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు వీర రవి హెచ్చరించారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి:-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా %ఖ్రూ

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



చాలా కాలంగా కోర్టులో పెండింగ్ లో వున్న కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నెల 14 న నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ ప్రచార పోస్టర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ నెల డిసెంబర్ 14వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును.ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన సివిల్ కేసులు,భూ వివాదాలు,వాహన ప్రమాద పరిహార కేసులు,చిట్‌ఫండ్ కేసులు,చెక్‌బౌన్స్‌కేసులు,వైవాహిక కేసులు,తగాదాలు,అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షీదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని, ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని,మరిన్ని వివరాలను కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో ఏ.ఎస్.పి మనాన్ భట్, అదనపు డిసిపి రవి, సిసిఆర్‌బి ఇన్స్‌స్పెక్టర్లు శ్రీధర్ రావు, శ్రీనివాస్,కరుణాకార్ పాల్గొన్నారు.

## దేవేందర్ నగర్ కాలనీలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

మేడిపల్లి మండలం/బోడుప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి



10 డిసెంబర్ 2024 బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని దేవేందర్ కాలనీ నందు పి సిద్ధి లింగం గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గురు స్వాములు వెంకటేశ్వర్లు రాజేష్ గజస్వామి సతీష్ కన్నె స్వాములు అనిల్ ప్రవీణ్ లతో కుంకుమ అర్చన పుష్పాలతో భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో భజనతో పాటు ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని స్వాములు యొక్క ఆశీర్వచనాలు తీసుకున్నారు ఇంకా దేవేందర్ కాలనీ గౌరవ అధ్యక్షులు కొండ శ్రీనివాస్ గారు, మాజీ ప్రధాన కార్యదర్శి చిన్న గణేష్ గారు, సీనియర్ నాయకులు సోములు కాలనీ ముఖ్య సలహాదారు శ్రీనివాస్, యువకులు బి నరేష్ మరియు మెడికల్ షాప్ యజమాని బాలకృష్ణ గారు పాల్గొని స్వామివారి యొక్క ఆశీర్వచనాలు తీసుకోవడం జరిగింది

# కేసముద్రం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పీ తిరుపతి రావు

**ప్రజా గొంతుక/ కేసముద్రం/ డిసెంబర్ /10**



పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని మహబూబాబాద్ డిఎస్పీ ఎన్.తిరుపతిరావు తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా కేసముద్రం పోలీస్ స్టేషన్ ను మహబూబాబాద్ డిఎస్పీ ఎన్.తిరుపతిరావు తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను అయన పరిశీంచారు. అనంతరం డిఎస్పీ గారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %ఞూ% గారు ఆదేశాలమేరకు కేసముద్రం పోలీస్ స్టేషన్ తనిఖీ చేయడం జరిగింది అన్నారు. ప్రజల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే అధికారుల నుండి క్రమశిక్షణ చర్యలు తప్పవని తెలిపారు. ఈ తనిఖీల్లో తో రూరల్ సీఐ సరవయ్య, కేసముద్రం ఎస్.ఐ మురళీధర్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం మౌనం వీడాలి

తెలంగాణ రాష్టంలో ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును వెంటేనే అమలు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్




చౌటుప్పల్ మండలం ఎమ్మార్పిఎస్ మండల కమిటీ సమావేశం ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి ఉమ్మడి నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను దేశంలోనే మొట్ట మొదటిగా తెలంగాణలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్ రెడ్డి వర్గీకరణ ఆలస్యం ఎందుకు చేస్తున్నాడో మాదిగ జాతికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎమ్మార్పిఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ యుద్దానికి సిద్ధం కావాలి అని పిలుపునిస్తూ ఎమ్మార్పిఎస్ నూతన మండల కమిటీని ఎన్నిక చేయడం జరిగింది ఎం ఆర్ పి ఎస్ చౌటుప్పల్ మండల కమిటి అధ్యక్షులుగా: బొడ్డు శ్రావణ్ మాదిగ మాదిగ ప్రధాన కార్యదర్శి: ఎర్ర గౌతమ్ మాదిగ,ఉపాధ్యక్షునిగా : చీమకండ్ల శ్రీనివాస్ మాదిగ,మున్సిపాలిటీ అధ్యక్షులు గా : ఎర్ర శంకర్ మాదిగ,కార్యదర్శిగా : గుడ్డెటి ప్రవీణ్ మాదిగ,సహాయ కార్యదర్శి : బొడ్డు గణేష్ మాదిగ లతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ,ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,సీనియర్ నాయకులు బోయ రాంచందర్ మాదిగ,బోయ దేవేందర్ మాదిగ,ఊదరి వెంకటేష్ మహాజన్,ఎంజేఎఫ్ నాయకులు ఆరుట్ల లింగ స్వామి మాదిగ,కట్టెల లింగ స్వామి మాదిగ,బోదుల గణేష్ మాదిగ,బోదుల స్వామి మాదిగ లు తదితరులు పాల్గొన్నారు

## టైటాన్స్ ఆఫ్ టుమారో 13వ జాతీయ స్థాయి ప్రైమిసీరియస్ 2024-25

ప్రజా గొంతుక ప్రతినిధి/సైనిక్ పురి:




భవన్స్ వివేకానంద కళాశాల సైనిక్ పురిలో కామర్స్ విభాగం “టైటాన్స్ ఆఫ్ టుమారో” అనే అంశంతో 13వ జాతీయ స్థాయి “ ప్రిమిసీరియస్ 2024-25 ను” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ,కర్ణాటక,మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుండి డిగ్రీ కళాశాల నుండి, హైదరాబాద్ నుండి జూనియర్ కళాశాలలు, పాఠశాలలతో సహా 49 సంస్థల నుండి 541 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎస్.వి.ఆర్.కె. చౌదరి,కామర్స్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ శ్రీమతి కమలా దేవి,సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్త గా డాక్టర్ శ్రీమతి రఘునందన్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం తెలిపారు. కామర్స్ డిపార్ట్మెంట్ హెడ్ శ్రీమతి కమలా దేవి కార్యక్రమ చరిత్రను ఇతర విషయాలను తెలిపారు. బిజినెస్ క్విజ్, వ్యవస్థాపకత,హెచ్ఆర్, మార్కెటింగ్,ఫైనాన్స్,బెస్ట్ మేనేజర్ వంటి విభాగాల్లోని సాంకేతిక కార్యక్రమాలలో పాల్గొనేవారి వ్యూహాత్మక,నాయకత్వ నైపుణ్యాలను కనపరిచాయి. కార్యక్రమం చివరి రోజున జూనియర్ కళాశాలలు, పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు కార్యక్రమంలో ఆసక్తిగా పాల్గొని పోటిపడ్డారు. ప్రైమిసీరియస్ 2024-25 విజయవంతంగా, ముందుముందు భవిష్యత్ యువతలో టైటాన్స్ ఆఫ్ టుమారో అనే అంశం ఆవిష్కరించడమే కాకుండా మరియు యువతలో నాయకత్వాన్ని పటిమను ప్రోత్సహిస్తుందన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు...

**- అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు...**

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**




సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం,అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు డిసెంబర్ 01నుండి జనవరి 01 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. భారతియ న్యాయ సంహిత బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు,డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు,విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01 డిసెంబర్ నుండి 01 జనవరి వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. భారతియ న్యాయ సంహిత బి.ఎన్.ఎస్223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# సమయపాలనా పాటిస్తూ క్రమశిక్షణ, నీతి నిజాయితితో విధులు నిర్వర్తించాలి...

**పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**






ఉన్నత చదువులు చదివి పోలీస్ ఉద్యోగ ప్రయత్నంలో ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిన ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహించాలని కష్టపడి సాధించిన ఉద్యోగానికి సార్థకత తీసుకురావాలని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి పేర్కొన్నారు. మంగళవారం నూతన సాయుధ దళ (ఎఆర్) కానిస్టేబుళ్ళతో కమీషనరేట్ కార్యాలయంలోని సమావేశ హాల్ లో ఎఆర్ పోలీసు విధులు గురించి మరియు క్రమశిక్షణ తదితర అంశాల గురించి పోలీస్ కమీషనర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ,, మీరు ఎంచుకొన్న, చేస్తున్న ఉద్యోగం లో విధులు గర్వంగా నిర్వర్తించండి. ఈ ఉద్యోగాల్లో ఉన్నంత సమయం క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ, మంచి టర్న్ అవుట్ తో అప్పగించిన విధులు గర్వంగా నిబద్ధతతో నిర్వహించమన్నారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని సమయపాలన పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. అర్మడ్ ఫోర్సు సిబ్బంది అన్ని రకాల విధులు నిర్వహించడం జరుగుతుంది ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించినప్పుడు సమయనుకులంగా ఎలా ప్రవర్తించాలి, గార్డ్ డ్యూటీ విధులు , విఐపి లకు పిఎస్ఓ లుగా విధులు, బిడిటీమ్స్, బాంబు స్క్వాడ్ విధులు, ఎస్కార్ట్ డ్యూటీ లు, స్పెషల్ పార్టీ విధులు, ఇతర ముఖ్యమైన బందోబస్తు డ్యూటీ లు చేసేటప్పుడు ఎలా ప్రవర్తించాలి, ప్రజలతో మర్యాదగా మాట్లాడాలి ప్రవర్తించాలి అనే అంశాలు వివరించారు. మెన్, ఉమెన్ అని తేడా లేకుండా విధులు నిర్వహించాలని పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. అధికారులు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఉన్నతాధికారుల నుండి సంపూర్ణ సహాయ సహకారాలు అందుతాయని, క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. నీతి,నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ , నీతి నిజాయితి నిబద్దత ఎలాంటి ప్రలోబాలకు గురికాకుండా పనిచేసి పోలీస్ వ్యవస్థకు, కమీషనరేట్ కు, తెలంగాణ పోలీస్ కు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏసిపి లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, సంపత్ లు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహ మార్చి రాష్ట్ర గౌరవాన్ని చెడగొట్టారు

/కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మునుగోడు నియోజకవర్గం



మన మట్టి తల్లి గౌరవాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతని మునుగోడు బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి, తమ స్వార్థ రాజకీయాల కోసం కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం, ఈ ప్రజాస్వామ్యవిలువలను కూడా అవమానించడం. మంగళవారం నాడు చౌటుప్పల్ మరియు మునుగోడు ప్రాంతాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి, మన తల్లి పట్ల మనకున్న గౌరవాన్ని వ్యక్తం చేశాం. తెలంగాణ తల్లికి వందనం చేసి, ఈ ప్రాంతం కోసం పోరాడిన అంబేద్కర్ఆశయాలను స్మరించుకున్నాం. కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఈ రోజు మరింతగా ప్రజల ముందుఉంచుతున్నాం. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం, వారి స్వతంత్రత కోసం ఎంతో మంది పోరాటం చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం ద్వారా ఈ రాష్ట్ర గౌరవానికి చెడగొట్టింది. ఈ చర్య వారికి ప్రజా వ్యతిరేకతను తెస్తుందనే విషయం గమనించాలి. ప్రజాస్వామ్యంలో, ప్రజల అభిప్రాయాలే ప్రధానం. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజల అభిప్రాయాలను పక్కన పెట్టి తమ స్వార్థ లబ్ధి కోసం ఇలాంటి చర్యలకు పాల్పడడం బాధాకరం. కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరుపై ఆందోళనను ఈ వినతి పత్రం ద్వారా తెలుపుతున్నామని అన్నారు. తెలంగాణ ప్రజలారా, మన పుట్టిన మట్టిని, మన తల్లిని గౌరవించడం మన ధర్మం. ఈ గౌరవాన్ని నాశనం చేసే వారిని తగిన సమాధానం చెప్పడం మన బాధ్యత. కాంగ్రెస్ పార్టీ తమ తీరును మార్చుకోవాలి. లేకపోతే, ప్రజల తీర్పు వారికి తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. తెలంగాణ తల్లికి మన హృదయపూర్వక వందనాలు. మన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడంలో మీ అందరి భాగస్వామ్యం అత్యంత అవసరమని అన్నారు.

## నిజాయితీ ని చాటుకున్న ఎండీ.అఫ్జల్ ని సన్మానించిన ఏసిపి.కృష్ణ



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

చందపల్లి కి చెందిన గజరంగి పోశెట్టి తన భార్య పిల్లలతో బైక్ పై చంధపల్లి నుండి బందంపల్లి కి వెళ్లుచుండగా బైక్ పై నుండి వారి హ్యాండ్ బ్యాగ్ దారిలో పడిపోయినదని అ బ్యాగులో దాదాపు తులం బరువు గల జత చెవి కమ్మలు, జత మాటీలు ఉన్నయని పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్ రావు కి ఫిర్యాదు చేయగా, పెద్దపల్లి పట్టణంలోని సీసీ - కెమెరా ల ద్వారా పెద్దపల్లి బస్ స్టాండ్ సిగ్నల్ పాయింట్ నుండి బంధంపల్లి ప్లై ఓవర్ మార్గం మధ్యలో బ్యాగ్ పడిపోయినట్లుగా గుర్తించి అట్టి ఏరియా లో విచారిస్తుండగా, శాంతి నగర్ పెట్రోల్ బంక్ దగ్గర్లో పంక్చర్ షాప్ నడుపుకునే ఎండీ . అఫ్జల్ అనునతను స్వయంగా పోలీస్ లను సంప్రదించి తనకు హ్యాండ్ బ్యాగ్ దొరికింది అని పోలీస్ లకు ఇవ్వగా మంగళవారం పెద్దపల్లి ఏసీపీ సమక్షంలో అట్టి బ్యాగ్ లో జత చెవి కమ్మలు, జత మాటీలను వారికి అందించగా.నిజాయితీ ని చాటుకున్న ఎండీ .అఫ్జల్ ను ఏసీపీ , జి . కృష్ణ సన్మానించారు.

## రాష్ట్ర ప్రభుత్వం పైన,రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ మీద బురదజల్లే శక్తులకు తగిన గుణపాఠం చెప్తాం

3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభా అనిల్ కుమార్(చిట్టి)
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు సమర్పించే కోడెలను అక్రమంగా విక్రయిస్తున్నట్లు వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదని గతంలో కొండా సురేఖ తేల్చి చెప్పారని ప్రభుత్వంపై బురద జల్లే కుట్ర విషపూరితమైన ప్రచారాన్ని తప్పుడు వార్తలను ప్రజలు నమ్మొద్దని మంత్రి గతంలో తెలియజేశారని రోజురోజుకు భక్తులు సమర్పించిన కోడేలా సంఖ్య పెరుగుతుండడంతో కోడెల నిర్వహణ భారంగా మారి చాలా కోడెలు మరణించినట్లు దీని నివారణ కోసం జీవో విడుదల చేసి ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ పట్టాదారు.పాసుపుస్తకం, ఆధార్ కార్డు,ఫోన్ నెంబరు సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ధ్రువీకరించిన పత్రం ఉంటేనే ఒక రైతుకు రెండు కోడెల పంపిణీ చేసినట్లు మంత్రి కొండ సురేఖ తెలియజేశారు.అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కోడెల సంరక్షణ కోసం గోషాలలో సిసి ఫ్లోరింగ్ సరిపడ షెడ్లు తాగునీటి వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మంత్రి సురేఖ వివరించారు మూగజీవాలపైన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ అటువంటిది అని మంత్రి అన్నారు.ఎంతో నిబద్ధతతో గోశాలల నిర్వహణ గోల సంరక్షణ చేపడుతున్న పరిస్థితులలో కోడేలను అక్రమంగా విక్రయించారని వచ్చిన వార్తలు వట్టి పుకార్లని మంత్రి సురేఖ కొట్టి పారేశారు.కోడెల కేటాయింపులో ఎలాంటి అవకతవకలు జరగలేదని కక్షపూరితంగా రాష్ట్ర ప్రభుత్వం పైన మంత్రి సురేఖ పైన బురద జల్లె వాక్యాలు చేసినట్లయితే చట్టపరమైన చర్యలు వారి పైన తీసుకొని కటకటాల వెనుకకు పంపించడం జరుగుతుందని 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభా అనిల్ కుమార్(చిట్టి) అని అన్నారు.

## జార?ండ్ తరహాలో ఉద్యమకారులను గుర్తించాలి



సంగిశెట్టి క్రిస్టఫర్‌టి యు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విరోచితమైన పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను ఝూర?ండ్ తరహాలో గుర్తించి గౌరవించాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు తెలంగాణ రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలు దాటినప్పటికీ నేటికీ ఉద్యమకాలను గుర్తించకపోవడం దుర్మార్గమన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకాలను గుర్తిస్తామని చెప్పి మ్యానిఫెస్టో లోపెట్టడం సంతోషమన్నారు కానీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 25వేల రూపాయల పెన్షన్ 250 గజాలు ఇంటి స్థలంతో పాటు మిగతా రాయితీలు కల్పించి హామీల నెరవేర్చాలన్నారు

## డిసెంబర్ నెలాఖరు లోగా రబీ 2022-23 టెండర్ ధాన్యాన్ని బిడ్డరుకు అప్పగించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :






డిసెంబర్ 31లోగా రబీ 2022-23 సీజన్ కు సంబంధించి పెండింగ్ టెండర్ ధాన్యాన్ని తప్పని సరిగా బిడ్డరుకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మిల్లర్లను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో పెండింగ్ లో ఉన్న ఆక్షన్ ధాన్యం పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రబీ సీజన్ 2022-23 కు సంబంధించి పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 60% ఆక్షన్ ధాన్యం లిఫ్ట్ చెయ్యడం జరిగింది, పెండింగ్ ఉన్న 40% నిర్దేశిత గడువు డిసెంబర్ 31 లోగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు వారికి కేటాయించిన టెండర్ ధాన్యాన్ని వెంటనే బిడ్డరుకు అప్పగించాలని,ఆలస్యం చేస్తున్న రైస్ మిల్లులను అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.టెండర్ ప్యాడి గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలోజిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి అండగా నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలంలోని ,బండనాగారం గ్రామంలో ఇజ్జగిరి నరసయ్య రెండు రోజుల క్రితం మృతి చెందాడు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు, వారి కుమారుడు ఇజ్జగిరి బాల్ రాజుకు 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయం అందించారు, మరియు మాజీ దేవస్థానం చైర్మన్ చల్లా సురేందర్ రెడ్డి 50 కిలోల బియ్యం, ఇజ్జగిరి నరేష్, 50 కిలోల బియ్యం, ఏళ్ల చంద్రారెడ్డి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబానికి అందించారు, భవిష్యత్తులో వారికి అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో, నిడిగొండ సత్తయ్య, నిడిగొండ లక్ష్మీనారాయణ, ఇజ్జగిరి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## గోపా అధ్యక్షుడికి సన్మానం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండల నూతన గోపా అధ్యక్షుడిగా ఎన్నికైన బొమ్మన సందీప్ గౌడును బచ్చన్నపేట మండలం పలు పార్టీలకు చెందిన నాయకులు సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు రాజకీయాలలో రాణించాలని, సేవా కార్యక్రమాలు చేపట్టాలని, సందీప్ గౌడును గోపా అధ్యక్షుడిగా నియమించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా యువ నాయకులు జిల్లా సందీప్, చెరుకూరి శ్రీనివాస్, గుర్రపు బాలరాజు ,అల్వాల నర్సింగరావు, ఎద్దు నాగయ్య,కంఠం కరుణాకర్, ఎండి జావిద్, షబ్బీర్, జంగిటి సిద్ధులు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :మండలంలో కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు మంథని మండలంలోని పవర్ హౌస్ కాలనీ, అంగళూరు , గుంజ పడుగు, నాగారం గ్రామాలు, రామగిరి మండలంలో సుందిళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, 17 శాతం తేమ రాగానే వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

## అమరవీరుల స్థూపానికి ఘన నివాళులు





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంతెలంగాణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు , జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మాజీ రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ తెలంగాణ అస్తిత్వానికి ప్రత్యేకగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాము అటువంటి విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానిస్తూ కాంగ్రెస్ పార్టీ గుర్తును పోలినటువంటి విగ్రహాన్ని ఏర్పాటు చేయటం తెలంగాణ వాదానికి ద్రోహం చేయటమే అన్నారు. ఆనాడు తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా కెసిఆర్ మరియు మేధావులు అందరు కలిసి విగ్రహాన్ని తయారు చేయించినారు అటువంటి విగ్రహ ప్రతిష్టను తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చుతూన్న కాంగ్రెస్ పార్టీ అని ఆయన ఖండించారు. కాంగ్రెస్ తల్లి వద్దు తెలంగాణ తల్లి ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండి వెంకటరెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, దూడల కనకయ్య గౌడ్, సిద్ధిరాం రెడ్డి, గంధ మల్ల నరేందర్, కర్నాల వేణు, రాజు షబ్బీర్, ఆంజనేయులు గౌడ్ ,జావీద్, ఆజాం, అజీమ్, గోపిరెడ్డి, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ లెవెల్ ముఖ్యమంత్రి కప్ పోటీలు ప్రారంభం

విద్యార్థులు క్రీడల పట్ల ఆత్మస్థైర్యం తో రాణించాలి

41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:గ్రేటర్ వరంగల్ నగరం రంగశాయి పేట లోని ప్రభుత్వ కళాశాల లో అర్బన్ లెవల్ ముఖ్యమంత్రి కప్ పోటీల ప్రారంభం అయిన సందర్బంగా 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించి,ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను అభినందించారు.అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల పట్ల ఆత్మస్థైర్యంతో ముందుకు పోవాలని,క్రీడలతో విద్యార్థులకు శరీర దృఢత్వం మంచి స్వభావంతో ముందుకు పోవడానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్,ఎంహెచ్ఓ,కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నాణ్యతను

## పరిశీలించిన పీఏసీ చైర్మన్ గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబర్10 (ప్రజాగొంతుక) :

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం మెనూ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆకస్మికంగా తనిఖీ చేసి, పరిశీలించి, విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా గాంధీ గారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న మెను వివరాలు,ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వంటశాల లోని,బియ్యాన్ని,సరుకులను నాణ్యతను పరిశీలించారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్ కు ,వంట సిబ్బందికి గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు,నాయకులు యాదగిరి గౌడ్, రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ చందానగర్

## అధ్యక్షుడిగా మధు కుమార్

శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబర్10 (ప్రజాగొంతుక) :యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ 110 డివిజన్ నూతన అధ్యక్షుడిగా మధు కుమార్ ఉప్పుటూరి గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ 110 డివిజన్ నుండి మధు కుమార్ ఉప్పుటూరి గెలిచిన సందర్భంగా మాట్లాడుతూ తనను గెలిపించిన అన్ని వర్గాల యువతి యువకులకు కృతజ్ఞుడనై ఉంటానని, వారు ఇచ్చిన విజయోత్సాహంతో మరింత బాధ్యతాయుక్తంగా నడుచుకుంటానని తెలియజేశారు. తనను ప్రోత్సహించి గెలిపించిన యువతి యువకులకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు



## తెలంగాణ తల్లి విగ్రహానికి

## రవీందర్ యాదవ్ పాలాభిషేకం

శేరిలింగంపల్లి, ప్రతినిధి డిసెంబర్ 10 (ప్రజాగొంతుక ): కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశత్వంగా వ్యవహరిస్తుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. కుట్రలకు పాల్పడటమే కాకుండా ప్రజాభిప్రాయన్ని పట్టించుకోవడం లేదన్నారు. సచివాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను తాము తిరస్కరిస్తున్నామని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం రూపు మార్చడం దారుణమని మండిపడ్డారు. బతుకమ్మ తెలంగాణ ప్రత్యేక పండుగ అని, అలాంటి బతుకమ్మను తొలగించి హస్తం పార్టీ గుర్తును పెట్టడంపై నిలదీశారు. ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం, పంచామృతాభిషేకంను నిర్వహించారు. ఈ సందర్భంగా భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ మాట్లాడుతూ%ౌ% ఉద్యమ తల్లే తమ తల్లి అని, హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదలుగానే ఉండాలా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ చరిత్రను, కేసీఆర్ పాలన ఆనవాళ్లు లేకుండా చేయాలనే కుటిల ప్రయత్నాలు సాగవన్నారు. బతుకమ్మను తెలంగాణ తల్లి నుంచి తొలగించారని, ఇది మంచి పద్ధతి కాదని వెల్లడించారు. ప్రజల తరుపున భారాస పోరాడుతుందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అధికారంలోకి వస్తామని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.



## లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద..

## ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

### : పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబర్10 (ప్రజాగొంతుక)శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం కోసం 4 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాలువ నిర్మాణ పనులను శనివారం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షం పడిన ప్రతిసారి స్థానికులు, వాహనదారులు వరద ముంపు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షాకాలంలో చిన్న వర్షానికే లింగంపల్లి అండర్ బ్రిడ్జి వరద నీటితో మునిగిపోతుందని, ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం 4 కోట్ల రూపాయల నిధులతో బాక్స్ కల్వర్ట్ తో పాటు వరద నీటి కాలువ నిర్మాణ పనులను చేపడుతున్నట్టు తెలిపారు.ఈ పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని, నాణ్యత లో రాజీ పడకుండా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. కల్వర్ట్ నిర్మాణ పనులపై అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. పనులు పూర్తయి ప్రజలకు అందుబాటులో కి వస్తే దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న వరద ముంపు సమస్య నుంచి స్వాంతన లభిస్తుందని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టాలని సూచించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఫ్లై ఓవర్లు, లింక్ రోడ్లు, రహదారుల విస్తరణ చేపడుతూ ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ ప్రసాద్ , డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, నాయకులు యాదగిరి గౌడ్, రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## చెన్నారావుపేట పోలీస్ స్టేషన్

## సందర్శించిన డిసిపి రవీందర్.

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 9 చెన్నారావుపేట

చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ నర్సంపేట ఏసీపి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం డీసీపీ రవీందర్ సందర్శించారు .తనిఖీల్లో భాగంగా స్టేషన్ లోని పలు రకాల రికార్డులను, స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ ఇన్చార్జ్ సిఐ సాయి రమణ చెన్నారావుపేట ఎస్సై రాజెష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

